మండలాధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కృషి

చేవెళ్ల రూరల్, అక్టోబర్ 24 : బీఆర్ఎస్ పార్టీ పటిష్ట, బలోపేతానికి నాయకులు, కార్యకర్తలను సమన్వయపరుస్తూ కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన శంకర్‌పల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గండిచెర్ల గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గురువారం మండల బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో అధ్యక్షుడిగా ఎన్నికైన గండిచెర్ల గోవర్ధన్‌రెడ్డిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గండిచెర్ల గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో పార్టీ అధ్యక్ష పదవి కట్టబెట్టినందుకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కార్తీక్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్లారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, బల్వంత్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

## తడి, పొడి చెత్తను వేరు చేయాలి

చేవెళ్ల రూరల్, అక్టోబర్ 24 : తడి, పొడి చెత్తను వేరుగా చేసి చెత్త ట్రాక్టర్‌లో వేయాలని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. గురువారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో చెత్త సేకరణను పర్యవేక్షించారు. అనంతరం చెత్త డంపింగ్ యార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇండ్లలో తడి, పొడిచెత్తను వేరుగా అందజేస్తే తద్వారా వర్మీ కంపోస్టు ఎరువుల తయారీకి ఉపయోగపడుతుందన్నారు. కమిషనర్ వెంట మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

# మృత్యు మలుపులు

ప్రమాదకరంగా ఉన్న యాచారం-నందివనపర్తి రోడ్డు

ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు

యాచారం, అక్టోబర్24: మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే లింకు రోడ్లలో ఉన్న మూలమలుపులు అత్యంత ప్రమాదకరంగా మారాయి. మూలమలుపుల వద్ద తరుచూ ఎక్కడో ఒక చోట ప్రమాదాలు సంభవిస్తున్నాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర గాయాలపాలవుతున్నారు. ఏకంగా కొంత మంది మరణిస్తున్నారు. ఇటీవలే నందివనపర్తి రోడ్డులో పిల్లిపల్లి వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొని నల్గొండవాసి అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. మండల కేంద్రాన్ని కలుపుతూ పలు గ్రామాలకు వెళ్లే లింకు రోడ్లలో అనేక చోట్ల ప్రమాదకరమైన మూలమలుపులున్నాయి.

**ప్రమాదాలకు కారణం..?**

ముఖ్యంగా నిత్యం రద్దీగా ఉండే మేడిపల్లి నుంచి యాచారం వెళ్లే రోడ్డు గాండ్లగూడ గ్రామం వద్ద అతి ప్రమాదకరమైన మూలమలుపు ఉంది. మలుపు తిరిగే లోపు ఎదురుగా వచ్చే వాహనం కనిపించకపోవడంతో కళ్లు మూసి తెరిచేలోపే ప్రమాదాలు సంభవిస్తున్నాయి. యాచారం నుంచి నందివనపర్తి మీదుగా మీర్‌ఖాన్‌పేట, కందుకూర్ వెళ్లే రోడ్డులో అనేకచోట్ల మూలమలుపులున్నాయి. మేడిపల్లి నుంచి నానక్‌నగర్, తాడిపర్తి మీదుగా కుర్మిద్ద వెళ్లే లింకు రోడ్డు దుస్థితి ఇంతే. చౌదర్‌పల్లి నుంచి యాచారం వెళ్లే రోడ్డు పలు చోట్ల మూల మలుపులతో ఉంది. ఈ రోడ్డులో తాడిపర్తి-నందివనపర్తి-నానక్‌నగర్ గ్రామాలకు వెళ్లే రోడ్ల కూడలి వద్ద మూలమలుపులు మరీ ప్రమాదకరంగా ఉండటంతో ఇటీవలే నాలుగైదు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. మేడిపల్లి సాలి చెరువు కట్టపై రోడ్డు వెడల్పు లేకపోవడం, పైగా మూల మలుపు ఉండటంతో తరుచూ బైకులు అదుపు తప్పి కింద పడటం, ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించకపోవడంతో రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇక్కడే గతంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి టీడీపీ నాయకుడు బుచ్చిరెడ్డి ప్రయాణిస్తున్న కారు చెరువులోకి దూసుకుపోవడంతో షార్ట్ సర్క్యూట్‌కు గురై ఆయన కారులోనే సజీవ దహనమయ్యారు. ఇంతకు ముందు ఇక్కడే ఆటో బోల్తా కొట్టి పంటపొలాల్లో పడిపోయింది. మేడిపల్లి నుంచి తక్కళ్లపల్లికి వెళ్లే రోడ్డులో తక్కళ్లపల్లి గ్రామ సమీపంలో ఉన్న మూలమలుపు వద్ద గతంలో ఆటో బోల్తాపడి ఓ వ్యక్తి మృతి చెందగా, ఐదుగురు గాయాలపాలయ్యారు. తులేఖుర్దు నుంచి గుమ్మడవెల్లికి వెళ్లే రోడ్డు అతి ప్రమాదకరమైన మూలమలుపు ఉండటంతోపాటు, రోడ్డు కంకరతేలి అధ్వానంగా తయారైంది. వర్షాకాలంలో ఈరోడ్డు చిన్నపాటి కుంటను తలపిస్తుండటంతో తరచూ రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. మాల్ నుంచి మంథగౌరెల్లి వెళ్లే రోడ్డు ఘాట్ రోడ్డును తలపిస్తుంది. ఇదే రోడ్డుపై పలుచోట్ల మూలమలుపులు అత్యంత ప్రమాదకరంగా ఉండటంతో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి. నాగార్జునసాగర్-హైదరాబాద్ ప్రధాన రహదారిపైన సైతం ఉన్న మూల మలుపుల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఇటీవల సుమారు పదికి పైగా ప్రమాదాలు జరుగడం గమనార్హం.

మూల మలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం (ఫైల్)

**ప్రమాదాలకు అడ్డాగా మారిన వైనం**
**పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు**
**గాయాల పాలవుతున్న ప్రయాణికులు**
**చర్యలు తీసుకోవాలంటున్న వాహనదారులు**

### ప్రమాదాలను అరికడుతాం

రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు అన్ని విధాలుగా చర్యలు చేపడుతాం. గ్రామీణ ప్రాంతాలకు చెందిన రోడ్లు మలుపులు ఉండటం, వేగంగా వాహనాలు నడపడంతోనే పలు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అతి వేగమే ప్రమాదాలకు కారణమవుతున్నాయి. మద్యం సేవించి, పరిమితికి మించి వేగంగా నడిపిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. వీటిని తనిఖీలు, సీసీ పుటేజ్‌ల ద్వారా గుర్తించి చర్యలు తీసుకుంటాం.

**- లిక్కి కృష్ణంరాజు,**
**సీఐ హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పీఎస్**

### సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలి

మండలంలో ప్రమాదకరంగా ఉన్న మూలమలుపుల వద్ద సంబంధిత అధికారులు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలి. ప్రమాదకరంగా ఉన్న కూడలీల వద్ద రాత్రిపూట వీధిలైట్లు ఏర్పాటు చేయాలి. రోడ్డు వెంట కంప, కలుపు మొక్కలను తొలగించాలి. మూలమలుపుల వద్ద వేగాన్ని నియంత్రించేందుకు అడ్డు కట్టలను ఏర్పాటు చేయాలి.

**- పొద్దుటూరి రవీందర్, మేడిపల్లి**

## రోడ్డుకు మరమ్మతు చేయండి

గుంతలు పడిన రోడ్డును పరిశీలిస్తున్న నాయకులు

పెద్దఅంబర్‌పేట, అక్టోబర్ 24: మున్సిపాలిటీ పరిధి కుత్బుల్లాపూర్ నుంచి నాగోల్‌కు వెళ్లే రోడ్డుకు మరమ్మతు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్త అశోక్‌గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం కుత్బుల్లాపూర్‌లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. రోడ్డుకు గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సమస్యను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు విష్ణుగౌడ్, గ్రామ అధ్యక్షుడు అరుణ్ చారి, నాయకులు యాదగిరి, మోహన్‌రెడ్డి, సుధాకర్, వేమన, సాయి, కిరణ్‌గౌడ్ పాల్గొన్నారు.

### రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడికి సత్కారం

వెంకటేశ్‌ను సన్మానిస్తున్న అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు మహేశ్

ఆమనగల్లు, అక్టోబర్ 24: తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడిగా ఇటీవల నియమితులైన డాక్టర్ చారకొండ వెంకటేష్‌ను గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆమనగల్లు అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు వగ్గ మహేష్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు నాయకులు సురేశ్‌నాయక్ ఉన్నారు.

### ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే చర్యలు

చేవెళ్లటౌన్, అక్టోబర్ 24ః ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చేవెళ్ల తహసీల్దార్ కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి ఇండ్లు నిర్మించిన వాటిని కూల్చి వేస్తామని తెలిపారు.

### పత్తి మిల్లుల వద్ద కొనుగోలు కేంద్రాలు

షాద్‌నగర్, అక్టోబర్24: షాద్‌నగర్ మార్కెట్ కార్యాలయం పరిధిలోని 11 పత్తి మిల్లుల వద్ద సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు మార్కెట్ శాఖ అధికారులు తెలిపారు. పత్తి పంటకు కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.7,521గా ప్రభుత్వం నిర్ణయించిందని, తేమ శాతంలో తేడాలు ఉంటే ధర చెల్లింపులో వ్యత్యాసాలు ఉంటాయనే విషయాన్ని రైతులు గమనించాలని కోరారు. పత్తిలో 12 శాతం కంటే ఎక్కువ తేమ ఉంటే సీసీఐ కొనుగోలు కేంద్రంలో పత్తిని కొనుగోలు చేయరనే విషయాన్ని రైతులు గ్రహించాలని, తక్కువ తేమ శాతంతో పత్తిని అమ్ముకొని మద్దతు ధరను పొందాలని సూచించారు. షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, తమ పత్తి పంటను సీసీఐ కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలని కోరారు.

### కార్మికుల సమస్యలు పరిష్కరించండి

పెద్దఅంబర్‌పేట, అక్టోబర్ 24: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం డీఎంఏ ఆఫీస్ ఎదుట చేపట్టనున్న ధర్నాలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఏర్పుల నరసింహ కోరారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ పద్ధతుల్లో పనిచేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సేవలను థర్డ్ పార్టీకి అప్పజెప్పాలన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. ధర్నాకు కార్మికులు తరలివచ్చేందుకు సహకరించాలని మున్సిపల్ అధికారులకు గురువారం వినతిపత్రం అందజేశారు.

### జినుగుర్తిలో మిలాద్ ఉన్‌నబీ

తాండూరు రూరల్, అక్టోబర్ 24: మండల పరిధిలోని జినుగుర్తిలో గురువారం మిలాద్ ఉన్‌నబీ ఉత్సవాలు నిర్వహించారు. ముస్లిం సోదరులు శాంతి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు ఉత్తమ్‌చంద్ మాట్లాడుతూ.. కుల, మతాలకు అతీతంగా ప్రజలందరూ కలసి మెలసి ఉండాలన్నారు. అనంతరం గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## డివిజన్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

ఆమనగల్లు, అక్టోబర్ 24: ఆమనగల్లు మండల కేంద్రంలో డివిజన్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని గురువారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కేఎన్ఆర్ సేవా దళం అధ్యక్షుడు మెకానిక్ బాబా, మాజీ వైస్ ఎంపీపీ అనంతరెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ వినతిపత్రంలో ఆమనగల్లు మండల కేంద్రంలో ఆర్డీవో, ఆర్టీవో, సబ్‌రిజిస్ట్రర్, సబ్ ట్రెజరీ, ఏసీపీ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని ఈ కార్యాలయాలు అందుబాటులో లేకపోవడం వలన నాలుగు మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు వినతిపత్రంలో తెలిపారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్, విజయ్‌రాథోడ్ ఉన్నారు.

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కేఎన్ఆర్ సేవా దళం అధ్యక్షుడు మెకానిక్ బాబా తదితరులు

### నియామక పత్రాల అందజేత



నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాన్ని అందజేస్తున్న బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి జగన్

అబ్దుల్లాపూర్‌మెట్/ఇబ్రహీంపట్నంరూరల్, అక్టోబర్ 24 : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బహుజన సమాజ్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి జగన్ అన్నారు. రంగారెడ్డి జిల్లా బీఎస్పీ అధ్యక్షుడు రాములు అధ్యక్షతన జరిగిన నియోజకవర్గం బీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన బహుజన్ సమాజ్ పార్టీని బలోపేతం చేయాలన్నారు. అందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని సూచించారు. అనంతరం రంగారెడ్డి జిల్లా బీఎస్పీ అధ్యక్షుడు రాములు నియోజకవర్గం నూతన కమిటీని ప్రకటించి నియామక పత్రాన్ని అందజేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఎస్పీ నూతన అధ్యక్షుడిగా వంగాల కృష్ణప్రసాద్, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా మహేందర్, కార్యదర్శిగా గోరేటి కుమార్, కోశాధికారిగా మహేందర్ నియమితులయ్యారు. కార్యక్రమంలో ఈసీ మెంబర్ అబ్రాంలింకన్, జిల్లా ఇన్‌చార్జి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రమేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, నాయకులు యాదగిరి, రఘుపతి, పరమేశ్, కుమార్, రమేశ్, కరుణాకర్, సమూయేలు, శివకుమార్, ఈశ్వర్, జంగయ్య, అశోక్, భిక్షపతి, శ్రీను, రాజు, నరసింహ, కార్యకర్తలు ఉన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

తడి, పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో

షాబాద్, అక్టోబర్ 24: ప్రజలు తడి, పొడి చెత్త వేరు చేయడంపై అవగాహన పెంచుకోవాలని షాబాద్ ఎంపీడీవో అపర్ణ అన్నారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని సర్దార్‌నగర్ గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2025-2026 సంవత్సరానికి గాను ఉపాధిహామీ పనుల కల్పన, తడి, పొడి చెత్త వేరు చేయడం తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. అనంతరం తడి, పొడి చెత్త వేరు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించి, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అపర్ణ మాట్లాడుతూ.. ప్రజలు ఎవరి పరిసరాలను వారే శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తడి, పొడి చెత్తను వేరు చేసి చెత్త సేకరణ వాహనంలో వేయాలని సూచించారు. గ్రామ మాజీ సర్పంచ్ మునగపాటి నర్సింహులు మాట్లాడుతూ... రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పంచాయతీగా పోటీ పడుతూ, రంగారెడ్డిజిల్లా నుంచి ఉత్తమ పంచాయతీగా ఏర్పడిన ఏకైక పంచాయతీ సర్దార్‌నగర్ అని చెప్పారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలైన పల్లెప్రకృతి వనం, వైకుంఠధామం, తెలంగాణ క్రీడా ప్రాంగణం, కంపోస్ట్‌యార్డు, నర్సరీ, గ్రామ పంచాయతీ కార్యాలయం తదితర వాటిని డ్రోన్ కెమెరా ద్వారా ఫొటోషూట్, ఫొటోలు సేకరించేందుకు పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం నుంచి సిబ్బంది వచ్చిన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో వీరాసింగ్, గ్రామ మాజీ సర్పంచులు మునగపాటి నర్సింహులు, స్వరూప, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశవర్కర్లు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

### ఎంఈవోకు సన్మానం

ఎంఈవో చంప్లానాయక్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కడ్తాల్ (తలకొండపల్లి), అక్టోబర్ 24: తలకొండపల్లి ఎంఈవోగా కేతావత్ చంప్లానాయక్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. గురువారం మండలంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమన్యాలు ఎంఈవో కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఎమార్సీ బృందం సభ్యులు శ్రీశైలం, మల్లయ్య, విజయ్, శేఖర్, పాఠశాలల ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్, గిరి పాల్గొన్నారు.

### గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు

ధారూరు, అక్టోబర్ 24: మండల పరిధిలోని అవుసుపల్లి, రుద్రారం గ్రామాల్లో గురువారం బీజేపీ వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రమేశ్, నాయకులు రాజునాయక్, అంజయ్య, వెంకటయ్య, రాంచంద్రయ్య, యాదగిరి, ఉలేందర్, కృష్ణ, రాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పర్యావరణాన్ని కాపాడుకోవాలి

కందుకూరు, అక్టోబర్ 24 : ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఎంపీడీఓ సరిత అన్నారు. రంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ అండ్ యూత్ అధికారి ఐసయ్యతో కలిసి స్వచ్ఛత-హీ-సేవా పక్షోత్సవాల్లో భాగంగా కందుకూరు ప్రభుత్వ కళాశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్లాస్టిక్ వేస్ట్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించడానికి ప్లాస్టిక్‌ను నిర్మూలించాలని విద్యార్థులకు సూచించారు. స్వచ్ఛతలో భాగస్వామలు కావాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మంగరాజు, లెక్చరర్లు, విద్యార్థులతోపాటు పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణాను అరికట్టాలి

**ఎంపీడీవో వెంకటమ్మ**

జ్యోతిప్రజ్వలన చేసి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీవో వెంకటమ్మ

ఇబ్రహీంపట్నంరూరల్, అక్టోబర్ 24 : ఆడపిల్లల అక్రమ రవాణాను అరికట్టాలని ఇబ్రహీంపట్నం ఎంపీడీవో వెంకటమ్మ అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమానికి ఆమెతో పాటు ఇబ్రహీంపట్నం ఇన్‌చార్జి సీడీపీవో తులసి, ప్రజ్వల కోఆర్డినేటర్ సురేశ్‌కుమార్ హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచ వ్యాప్తంగా అత్యంత వేగంగా విస్తరిస్తూ ఎంతోమంది అమ్మాయిల జీవితాలను నాశనం చేస్తున్న నేరపూరితమైన చర్య అని అన్నారు. దీనికి పేద మధ్యతరగతి అమ్మాయిలు, మహిళలు ఎక్కువగా గురవుతున్నారు. సమాజంలో ప్రజలతో సన్నిహితంగా ఉండే అంగన్‌వాడీ టీచర్లు వారి ఆర్థిక సామాజిక స్థితిగతులను గమనించి వారికి అవగాహన కల్పించాలని అన్నారు. మానవ అక్రమ రవాణాను ఆదిలోనే అడ్డుకుంటే ఆడపిల్లలను రక్షించుకోవచ్చునని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ప్రజ్వల అసిస్టెంట్ కోఆర్డినేటర్స్ అంబర్‌సింగ్, మిథాలీరాజ్, చెన్నకేశవ్, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు సరళ, కల్పన, అరుణ పాల్గొన్నారు.

### సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

సమావేశంలో మాట్లాడుతున్న సింగిల్ విండో చైర్మన్ బక్కన్నయాదవ్

షాద్‌నగర్‌రూరల్,అక్టోబర్24: షాద్‌నగర్ పట్టణంలో నవంబర్ 10వ తేదీన నిర్వహించే యాదవ సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మండల సింగిల్ విండో చైర్మన్ బక్కనయాదవ్ యాదవులకు పిలుపునిచ్చారు. షాద్‌నగర్ పట్టణంలోని మల్లికార్జున మినీ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన యాదవ సన్నాహక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. యాదవ్ సంస్కృతీసంప్రదాయలకు అద్దం పట్టే విధంగా యాదవులు సదర్‌ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నవంబర్ 10న నిర్వహించే సదర్ సమ్మేళనాన్ని నియోజకవర్గంలోని యాదవులు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో యాదవులు శ్రీనివాస్‌యాదవ్, రఘునాథ్, యాదిగిరి, మల్లేశ్, దేవేందర్, బాల్‌రాజు, శ్రీనివాస్, నారాయాణ, వెంకటేశ్, పరందాములు, ప్రవీణ్ వివిధ మండలాల యాదవులు పాల్గొన్నారు.

### కొబ్బరికాయలు, దీపారాధనకు వేలం పాట



వేలం పాట నిర్వహిస్తున్న ఆలయ అధికారులు

వికారాబాద్, అక్టోబర్ 24 : అనంత పద్మనాభ స్వామి దేవాలయం అనంతగిరి నందు కార్తీక మాసం నెల రోజులు పాటు 1.11.2024 నుంచి 30.11.2024 వరకు కొబ్బరికాయలు, దీపారాధన సామగ్రి అమ్ముకొనే హక్కు వేలం పాటను గురువారం అనంతగిరి దేవదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో జరిగింది. కొబ్బరి కాయలు అమ్ముకొనే హక్కు, దీపారాధన సామగ్రి అమ్ముకొనే హక్కును వికారాబాద్ ప్రాంతానికి చెందిన హరీశ్వర్ ఎక్కువ వేలం పాట పాడి దక్కించుకున్నారు. రూ.3.85లక్షలు కొబ్బరికాయలు, దీపారాధన కోసం రూ.లక్ష పాట పాడి హక్కు పొందటం జరిగిందని ఆలయ ధర్మకర్త పద్మనాభం, ఈవో నరేందర్ తెలిపారు.

## ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

సభ వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు తదితరులు

షాబాద్, అక్టోబర్ 24: మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని మాల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు అన్నారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని చర్లగూడ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట వాల్‌పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలోని గ్రామాల్లో గడపగడపకు తిరుగుతూ ఆదివారం జరిగే మాలల ఆత్మగౌరవ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరినట్లు తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హక్కులు కల్పిస్తే, వాటిని కాలరాయాలని మనువాదుల చెంత చేరిన మందకృష్ణ మాదిగ, సొంత స్వలాభం కోసం ఒక కుట్ర పూరిత విధానంతో బీజేపీతో చేతులు కలిపి రిజర్వేషన్లను తూట్లు పొడిచాలని కుట్ర చేస్తున్న మందకృష్ణ మాదిగకు, కేంద్ర ప్రభుత్వమైన బీజేపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే వరకు మాలలు సంఘటితమై ఐక్యతతో ఈ నెల 27వ తేదీన జరిగే హలో మాల... చలో నాగర్‌కర్నూల్ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చంద్రశేఖర్, ఎల్లయ్య, శ్రీనివాస్, నర్సింహులు, రాజు, సమతా సైనిక్ దళ్ జిల్లా నాయకులు వెంకటేశ్, కృష్ణ, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

## విజ్ఞాన విహారయాత్రలతో విద్యార్థులకు మేలు

విహారయాత్రలో విద్యార్థులతో వాల్మీకి ఫౌండేషన్ సభ్యులు

చేవెళ్ల రూరల్, అక్టోబర్ 24 : విజ్ఞాన విహారయాత్రలతో విద్యార్థులకు ఎంతో మేలు కలుగుతుందని వాల్మీకి ఫౌండేషన్ ప్రెసిడెంట్ గణేష్ వాల్మీకి అన్నారు. పొద్దుటూరు గ్రామంలోని వాల్మీకి గురుకులం విద్యార్థులు, చెన్నై పట్టణానికి చెందిన చిల్డ్రన్ ఫరెవర్ ట్రస్ట్ అనాథ విద్యార్థులకు వాల్మీకి ఫౌండేషన్ పొద్దుటూరు వారి ఆధ్వర్యంలో యూనిటీ ఎక్స్ పేరుతో మూడు